

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

శుక్రవారం 27, జూన్ 2025 పేజీలు - 8


# భవిష్యత్ బాగుండాలంటే... మాదకద్రవ్యాల జోలికి వెళ్ళవద్దు

## రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి







**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

బాగుండాలంటే మాదకద్రవ్యాల జోలికి వెళ్లవద్దని రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విద్యార్థులకు సూచించారు. గురువారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలో జిల్లా పోలీస్ యంత్రాంగం, సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన మాదక ద్రవ్యాల వ్యతిరేక వారోత్సవంలో భాగంగా ఎన్.జి కళాశాల నుండి క్లాక్ టవర్ వరకు నిర్వహించిన ర్యాలీని ఆయన ఎన్.జి.కళాశాల వద్ద జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ క్లాక్ టవర్ చేరుకున్న అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ కరోనా తర్వాత డ్రగ్స్ వాడకం పెరిగిందని, స్టూడెంట్స్ డ్రగ్స్‌కు బానిసలుగా మారుతున్నారని, తెలంగాణలో డ్రగ్స్ అన్నదే ఉండరాదని, విద్యార్థుల కోసం స్కిల్ యూనివర్సిటీ కట్టిస్తున్నామని ,ఇందులో భాగంగా నల్గొండలో 34 కోట్లతో స్కిల్ సెంటర్ కట్టిస్తున్నామన్నారు. త్వరలోనే సి ఎం తోదీనిని ప్రారంభిస్తామని, డ్రగ్స్ వాడే వారిని తరిమి కొట్టాలని,విద్యార్థులకు లైఫ్ టర్నింగ్ టైం అని, 20 ఏండ్ల వరకు చదువు, స్పోర్ట్స్, యోగ పై దృష్టిపెట్టాలని, కోరారు. విద్యార్థులు, యువత సెల్ ఫోన్‌కు దూరంగా ఉండాలని, అవసరమైతేనే వాడాలని, చదువుపైనే దృష్టి పెట్టాలని చదివి పోటీ పరీక్షలు రాస్తూ ఉద్యోగాలు పొందాలని, ప్రకాశం బజార్‌లో ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల నిర్మిస్తున్నామని, డిజిటల్ తరగతులతో పాటు, అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. భవిష్యత్ బాగుండాలంటే డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, విద్యార్థులకు ఎం కావాలన్న ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా, మంత్రిగా సహకారం అందిస్తామన్నారు. డ్రగ్స్ కువ్యతిరేకంగా చురుకుగా ఉండాలని, హైద్రాబాద్‌లో డ్రగ్స్ పై కఠిన చర్యలుతీసుకొంటున్నామని, ఎక్కడికక్కడే కట్టడి చేస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ మాట్లాడుతూ మిషన్ పరివర్తన కింద వారం రోజులపాటు మాదక ద్రవ్యాల వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. యువత ఒక్కసారి డ్రగ్స్ తీసుకుంటే బానిసలు అవుతారని, అందువల్ల తీసుకోవద్దని,డ్రగ్స్ పై చేస్తున్న యుద్ధంలో అందరూ భాగస్వాములు కావాలని, డ్రగ్స్ గురించి ఏదైనా సమాచారం అందితే డయల్ 100 కు ఫోన్ చేయాలని ,డ్రగ్స్ వల్ల కుటుంబాలే నాశనం అవుతాయని అన్నారు. నల్గొండ జిల్లా ను డ్రగ్స్ రహిత జిల్లా చేద్దామని పిలుపునిచ్చారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలని, డ్రగ్స్ వాడడం చట్టరీత్య నేరమని, విద్యార్థులు డ్రగ్స్ బారిన పడవద్దనికోరారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఆదనపు ఎస్పీ రమేష్, డిడబ్ల్యుఓ కృష్ణవేణి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, డిఈఓ భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి, ఎస్పిలు కార్యక్రమంలో పాల్గొన్న వారితో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు.

# జిల్లాను డ్రగ్ రహీత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః సూర్యాపేట జిల్లాను డ్రగ్ రహీత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి పౌరుడు బాధ్యతగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. గురువారం మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా అంతర్జాతీయ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ, పోలీసు శాఖల ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణంలోని మెడికల్ కళాశాల నుండి నిర్వహించిన ర్యాలీని ఎస్పీ నర్సింహ, జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబుతో కలిసి జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ మెడికల్ కళాశాల నుండి గవర్నమెంట్ హాస్పటల్ మీదుగా సద్దల చెరువు వద్దకు డ్రగ్ వ్యతిరేక నినాదాలు చేస్తూ పెద్దఎత్తున ర్యాలీ సాగింది. అనంతరం సద్దల చెరువు వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముందుగా విద్యార్థులతో మాదకద్రవ్యాల జోలికి వెళ్ళమని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజలు అవగాహన పెంపొందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. యువత డ్రగ్స్ బారిన పడుతున్నారని దీని వల్ల తల్లిదండ్రులు,

మిగతా 2లో

# నిరంతర శ్రమతోనే విజయాలు సాధ్యం

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





**నల్గొండ జిల్లా బ్యూరో**

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం, 21 సెంచరీ ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత పోటీ పరీక్షల శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఉపకులపతి ఆచార్య కాజా అల్తా హుస్సేన్లు ప్రారంభించారు. సామాజిక బాధ్యతగా చేపట్టిన కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయం వేదికగా డిగ్రీ, పీజీ విద్యార్థులకు పోటీ పరీక్షలకు శిక్షణ అందించనున్నారు. ఈ శిక్షణ కార్యక్రమం మూడు సంవత్సరాల ఒప్పంద పత్రాలను రిజిస్టర్ ఆచార్య అలువాల రవి వ్యవస్థాపక చైర్మన్ కృష్ణ ప్రదీప్‌లు పరస్పరం పంచుకున్నారు. ఈ శిక్షణ తరగతుల్లో నైపుణ్య అభివృద్ధి, మెంటరింగ్ ద్వారా సివిల్స్ పై అవగాహన, ప్రధాన ఉద్దేశాలుగా చరిత్ర నైతిక విలువలు పాలిటి భారతీయ సమాజం పరిపాలన ఆర్థిక వ్యవస్థ మూర్తిమత్వ అంతర్జాతీయ సంబంధాలు వంటి మొత్తం 12 అంశాలలో విద్యార్థులకు శిక్షణ అందించనున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ విద్యార్థులు చంచల స్వభావాన్ని వీడి అవాంతరాలను అధిగమిస్తూ నిర్మాణాత్మక ఆలోచన విధానాన్ని అలవర్చుకొని విజయ పాదములో ముందుకు సాగాలని సూచించారు. సమాజం పట్ల బాధ్యత, మానవీయ సమాజ నిర్మాణ లక్ష్యంగా విద్యార్థులు ముందుకు సాగాలన్నారు. విద్యార్థులు తమ ఐక్యక అంశాలను గుర్తించి వాటిలో నిష్ణాతులుగా తయారైతే విజయం సొంతమని తెలిపారు. యూపీఎస్సీ సాధనలో తన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. అనంతరం ఉపకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సహనం, కరుణ, స్వీయ క్రమశిక్షణ వంటి సుగుణాలను అలవర్చుకొని ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి యాజమాన్యం ఎప్పుడు సిద్ధమని విద్యార్థులు అధ్యయనంపై దృష్టి సారించాలని సూచించారు. అనంతరం సంస్థ చైర్మన్ కృష్ణ ప్రదీప్, చీఫ్ మెంటర్ భవాని శంకరులు శిక్షణ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాలను విద్యార్థులకు వివరించారు. స్థిరత్వం, కరుణ సామాజిక బాధ్యతగా

మిగతా 2లో

# ముఖ్య నాయకులతో సమావేశం



హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా పట్టణం, నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని వివిధ మండలాల ముఖ్య నాయకులతో కలిసి సమావేశం నిర్వహించిన నాగార్జున సాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ మాజీ ఎమ్మెల్యే భగత్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లలో కాంగ్రెస్ గవర్నమెంట్ వాళ్ల కార్యకర్తలకి ఇవ్వడం జరుగుతుందని, నిజమైన పేదవాడికి ఇల్లుఇవ్వడం లేదని అన్నారు. నాగార్జున సాగర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# హజార్‌గూడెం ఉపాధ్యాయుడికి పీహెచ్‌డి డాక్టరేట్



హాలియా, మేజర్‌న్యూస్ : హజారిగూడెం ప్రభుత్వ ఉపాధ్యాయుడికి పీహెచ్‌డి డాక్టరేట్ అనుముల మండలం హజారిగూడెం గ్రామానికి చెందిన మేకల వెంకట్ రెడ్డికి ఉస్మానియా యూనివర్సిటీ రాజనీతి శాస్త్రంలో పీహెచ్‌డి డాక్టరేట్ ప్రకటించింది. ప్రొఫెసర్ బ్రహ్మానందం పర్యవేక్షణలో "తెలంగాణ పట్టణాలలోని పేదరిక నిర్మూలన కార్యక్రమాలు"అనే అంశంపై పరిశోధనకు గాను డాక్టరేట్ లభించింది. ఇతను తెలంగాణ రాష్ట్ర సాధనకు గాను మలిదశ ఉద్యమంలో ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా కీలక పాత్ర పోషించాడు. ప్రస్తుతం మండలంలోని చల్మారెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. ఉపాధ్యాయ బృందం, గ్రామ ప్రజలు, మిత్రులు డాక్టరేట్ రావడం పట్ల అభినందనలు తెలియజేశారు.

# జిల్లాను డ్రగ్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు బాధ్యతగా కృషి చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

కుటుంబాలు బాధపడుతున్నారని, విద్యార్థులు మంచి స్నేహితులతో, క్రమశిక్షణతో, ఆరోగ్యవంతంగా ఉండాలని, మనకు తెలియని వ్యక్తులతో పరిచయాలు పెంచుకోవద్దని వాటి వలన దుష్ప్రభావాలకు లోను అవుతామని, తప్పుదారిలో పడకుండా మనమందరం ఆరోగ్యంగా ఉంటూ ఆటపాటలతో ఆనందంగా ఉండాలని సూచించారు. జిల్లాలో ఎస్పీ తమ సిబ్బందితో అన్ని కళాశాలల వద్ద నిఘా పెట్టారని ఏ చిన్న అనుమానం వచ్చినా అట్టి వారిని అరెస్టు చేస్తారని హెచ్చరించారు. మాదక ద్రవ్యాలు కనిపించినప్పుడు వెంటనే 1908కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని లేదా 100కు డయల్ చేసి వివరాలు తెలుపాలని కోరారు. రాష్ట్ర టూరిజం కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ వ్యతిరేక ఉద్యమం, వాడకం, రవాణా, అరికట్టడం అలాగే అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నిర్మూలన దినోత్సవంలో పాల్గొన్న అందరికి అభినందనలు తెలిపారు. మన ప్రాంతాన్ని, రాష్ట్రాన్ని, దేశాన్ని డ్రగ్ రహిత ప్రాంతాలుగా మార్చడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కొంత మంది యువత కొత్త ఆనందాల కోసం వీటిబారిన పడుతున్నారని కొందరి స్వార్థపూరిత వ్యాపారం వల్ల వారు సమాజంపై విషప్రభావం పడుతుందన్నారు. యువతకు చాక్లెట్లు, సిగిరెట్ల రూపంలో అందుబాటులోకి వస్తున్నాయని దీనికి బానిసై యువత ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ నరసింహ, జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబులు మాట్లాడుతూ డ్రగ్స్ ఆరోగ్యాన్ని మాత్రమే కాదు అందమైన జీవితాన్ని కూడా బలి తీసుకుంటుందని డ్రగ్స్ కలిగి ఉండడం నేరమన్నారు. అందుకు చట్టరిత్యా శిక్ష తప్పదని డ్రగ్స్‌ని తరిమికొడదాం, యువతని కాపాడుకుందామన్నారు. డ్రగ్‌కు వ్యతిరేకంగా, డ్రగ్స్ వద్దు జీవితం ముద్దు గోడపత్రికలను ఆవిష్కరించారు. నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డిడబ్లు రూప, ఆర్డీఓ వేణుమాధవ్, తహశీల్దార్ కృష్ణయ్య, డిటిడిఓ శంకర్, డివైఎస్ఓ రామచంద్రరావు, అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, డిఎస్పీ ప్రసన్నకుమార్, నరసింహాచారి, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, వివిధ కళాశాలల విద్యార్థిని విద్యార్థులు, మెడికల్ కాలేజ్, నర్సింగ్ కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడి ఉండగా ఫీజులు ఎందుకు దండగ

## పీఎం పలివెల ప్రధానోపాధ్యాయులు తాటి శ్రీనివాసులు




మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ బడి ఉండగా ఫీజులు ఎందుకు దండగ అని పీఎం పలివెల ప్రధానోపాధ్యాయులు తాటి శ్రీనివాసులు అన్నారు. గురువారం మండలంలోని పలివెల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఉచిత షూస్, టై, బెల్ట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ మన పిల్లలను మన ఊరు బడిలోనే చదివిద్దాం అని కోరారు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుందాం అన్నారు. పలివెల పాఠశాలలో కంప్యూటర్ విద్య బోధనతో పాటు అత్యాధునిక సదుపాయాలతో సైన్స్ ల్యాబ్, విశాలమైన ఆటస్థలం అన్ని హంగులతో కూడిన మంచి పాఠశాల వాతావరణం ఉన్నదని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. గ్రామంలో ఉన్న విద్యార్థులను గ్రామంలో ఉన్న పాఠశాలలో చేర్పించాలని కోరారు. పలివెలలో విద్యార్థిని విద్యార్థులకు ఉచిత విద్యతోపాటు 200 మంది విద్యార్థిని విద్యార్థులకు ప్రైవేటు పాఠశాల కంటే మిన్నగా ఆహ్లాదకరమైన వాతావరణంలో విశాలమైన తరగతి గదులు, ఆట వస్తువులు, స్కూల్ యూనిఫామ్, మంచి గ్రంథాలయం, కంప్యూటర్ శిక్షణ, నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్ ఇలాంటి అనేక వసతులు ప్రభుత్వ పాఠశాలలో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహమ్మద్ రఫీ, పెరిక నరసింహ, ఉయ్యాల యాదయ్య, దత్తతేశ్వర్, వెంకటేశ్వర్లు, విలియం రాజు, తెలుగు ఉపాధ్యాయుడు గేర నరసింహ, లింగమ్మ, వెంకన్న, రాఘవేందర్ మహేష్, అంజిలమ్మ, అంజయ్య సావిత్రమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్మికవర్గ పక్షతపాతి డి.వి కృష్ణ



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః కార్మికవర్గ పక్షపాతి, ప్రజాపంథా సిద్ధాంతకర్త డి.వి కృష్ణ అని పివైఎల్ డివిజన్ కార్యదర్శి వాసా పల్లయ్య అన్నారు. గురువారం పట్టణంలో పివైఎల్ ఆధ్వర్యంలో డి.వి కృష్ణ మూడవ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లయ్య, నాయకులు కృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రంలో షేక్ రజాక్, అంబటి భిక్షం,వాస కరుణాకర్,సయ్యద్ హుస్సేన్, ఉబ్బపల్లి సైదులు,పానుగంటి దేవయ్య, తాళ్లూరు లక్ష్మయ్య,బైరం ఆనంద్,మౌలాంబి, జాన్సీ, నరసమ్మ, ఫాతిమా, సుమలత, పర్విన్, బుచ్చమ్మ పాల్గొన్నారు.

# నిరంతర శ్రమతోనే విజయాలు సాధ్యం

(మొదటిపేజీ తరువాయి)

స్వీకరించి ప్రతి అంశాన్ని పలు కోణాల్లో పరిశీలించే నైపుణ్యం శక్తి సామర్థ్యాలు అలవర్చుకున్నప్పుడే యూపీఎస్సీ సాధన సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఆలువాల రవి, స్టూడెంట్ వెల్ఫేర్, ఇండస్ట్రీ కనెక్ట్ డైరెక్టర్ డా సురేష్ రెడ్డి, ప్రిన్సిపాల్ సిహెచ్ సుధారాణి, కె.అరుణప్రియ, డా.ప్రేమ్సాగర్, డా.మద్దిలేటి, డా.లక్ష్మీ ప్రభ, డా.అనితా కుమారి, డా.ఇందిరా, తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ లబ్ధిదారులకు మెటీరియల్ విషయంలో అండగా ఉంటా

## మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



మునుగోడు, మేజర్‌న్యూస్ : ఇందిరమ్మ లబ్ధిదారులకు మెటీరియల్ విషయంలో అండగా ఉంటానని మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇందిరమ్మ లబ్ధిదారులకు హామీ ఇచ్చారు. గురువారం మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పేద ప్రజలపై భారం పడకుండా స్థానిక కాంగ్రెస్ ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన గ్రామాలకు దగ్గరగా ఉన్న వాగుల నుండి ఉచితంగా ఇసుక తీసుకునే విధంగా అనుమతులు ఇవ్వాలని అధికారులతో ఫోనులో మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే పేదలకు మానవతా దృక్పథంతో తక్కువ ధరకే కంకరను ఇవ్వాలని క్రషర్ యజమానులను కోరారు. మైనింగ్ అధికారులు, కలెక్టర్ గారితో మాట్లాడి అనుమతులు ఇవ్వాలన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఉన్న సిమెంట్ పరిశ్రమల యజమానులతో కూడా మాట్లాడి ఇందిరమ్మ ఇల్లులు నిర్మించుకునే పేదవారికి తక్కువ ధరకు సిమెంటు లభించేలా ప్రయత్నిస్తానని లబ్ధిదారులకు హామీ ఇచ్చారు. గత పది సంవత్సరాలుగా పేదవారు సొంతింటి కలకు దూరంగా ఉన్నారని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజలకు ఇందిరమ్మ గృహాలు మంజూరు చేశామని ఆ ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం వైపు నుండి వచ్చే నిధులతోపాటు, పేద ప్రజలపై ఆర్థిక భారం పడకుండా ఉచితంగా ఇసుక ఇవ్వడంతో పాటు, నిర్మాణానికి అవసరమయ్యే మెటీరియల్ కాస్ట్ తగ్గించే విధంగా ప్రయత్నం చేస్తామన్నారు. ఈ సమీక్ష సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్, యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి, మండల నాయకులు మందుల బీరప్ప, యువజన కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జితేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు అబ్బనబోయిన రామ్ యాదవ్, మునుగోడు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జాల మణి, మాజీ సర్పంచులు జాల వెంకటేశ్వర్లు, నకిరికంటి యాదయ్య,పోల గొని ప్రకాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

## – అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

మోత్కూర్, మేజర్‌న్యూస్ : అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. గురువారం మోత్కూరు మున్సిపాలిటీలో 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా పలు కాలనీలను సందర్శించి మురికి కాలువల నిర్మాణం, పరిసరాల పరిశుభ్రత తదితర పరిస్థితులను పరిశీలించారు. పలు వార్డులలో అపరిశుభ్రత, ఇతర సమస్యలకు సంబంధించి ప్రజలు చేస్తున్న ఫిర్యాదులు మౌలికంగా నిజమని గుర్తించిన కలెక్టర్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కార్యాలయం ఆవరణలో వార్డు అధికారులతో పాటు స్థానికులతో సమావేశం నిర్వహించారు. మున్సిపాలిటీలోని కొన్ని వార్డులలో మంచినీటి సరఫరాలో లోపాలు, వీధి దీపాలు పని చేయకపోవడం, మురికి కాలువల నిర్మాణం, శానిటైజేషన్ నిర్వహణ లోపాలపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలిపారు. ప్రజలకు అందాల్సిన సేవలు సమయానికి అందడం లేదన్న విషయంపై అదనపు కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్ తో పాటు వార్డు అధికారులను మందలించారు. ఇలాంటి ఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా చర్య ఓలు తీసుకోవాలని అన్నారు. ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను 15 రోజుల లోగా పరిష్కరించాలని, ఆ దిశలో మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు.



# ప్రైవేటు పాఠశాలలో ఫీజుల దోపిడీ అరికట్టండి

## బీసీ సంఘం ఆధ్వర్యంలో ఎంఈఓ కార్యాలయం ముట్టడి



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ పట్టణంలో ప్రైవేటు పాఠశాలలో ఫీజుల దోపిడీ అరికట్టాలని డిమాండ్ చేస్తూ మిర్యాలగూడలో బీసీ సంఘం ఆధ్వర్యంలో ఎంఈఓ కార్యాలయం ముట్టడించడం జరిగింది ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ మాట్లాడుతూ మిర్యాలగూడలో ప్రైవేటు పాఠశాలలో ఫీజుల దోపిడీ అరికట్టడంలో విద్యాశాఖ పూర్తిగా నిర్లక్ష్యం వహించడం వలన పేద విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు పాఠశాలల విద్యార్థులే లక్ష్యంగా విద్యా వ్యాపారాన్ని కొనసాగిస్తున్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థుల నుండి స్కూల్ ఫీజు లే కాక బుక్స్, యూనిఫామ్స్, టై, బెల్ట్‌ల పేరిట లక్షల రూపాయల్లో ఫీజులు దండుకుంటున్నారు కొన్ని ప్రైవేటు బుక్ స్టాల్ అని అడ్డాగా చేసుకొని పుస్తకాలపైరిట వ్యాపారం కొనసాగిస్తున్న కూడా విద్యాశాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని వారు హెచ్చరించారు. ప్రతి పాఠశాలలో ఫీజుల పట్టిక నిర్వహించాలి అలాగే. గవర్నింగ్ బాడీ లేకుండా ఫీజులు పెంచే అధికారం ఈ ప్రైవేట్ యాజమాన్యానికి లేదు వారు ఇస్తాను సారంగా ఫీజులు నిర్ణయించుకొని పాఠశాల లడ్డగా చేసుకొని వారు ఇష్టానుసారంగా ఫీజుల దోపిడీ చేస్తున్న కూడా ప్రభుత్వ విద్యాశాఖ అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు కానీ ఎందుకు స్పందించడం లేదు అని ఆయన అన్నారు విద్యాశాఖ నిర్ణయాన్ని గాలికి వదిలేసి వాళ్ళ ఇష్టానుసారంగా పాఠశాలలు నడుపుతున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోకపోతే మాత్రం పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తానికి సిద్ధమై ఉన్నామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గంగాధర్, నరేష్, సాంబయ్య, ఉపేందర్, రమేష్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన

భూధాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల మంజూరు చేసిన నేపథ్యంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు గురువారము భూధాన్ పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు, 12 వవార్డులో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తమ ఇండ్ల నిర్మాణాన్ని అధికారులు ఇచ్చే తగు సూచనలను పాటిస్తూ నిర్మించుకోవాలని సూచించారు. అనంతరము పురపాలక కేంద్రంలోని మద్దెలమ్మ దేవాలయంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా చెట్లను నాటారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు భారత లవకుమార్, పోచంపల్లి అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ , మున్సిపల్ మేనేజర్ రాజేష్, పట్టణ మహిళా అధ్యక్షురాలు మెరుగు శశికళ, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు కడవేరు వెంకటేశం ,మంగళపల్లి రాజా రమేష్,ఆటిపాముల స్వాతి ,పోట్ట బత్తిని జ్ఞానేశ్వరి ,మరియు వార్డు అధ్యక్షులు కుసుమ వెంకటేశం ,ఆటిపాముల నాగేష్ ,మేకల రామకృష్ణ, కడివేరు రాము,పొట్ట బాత్తిని ధనుంజయ ,బైరు రామాంజనేయులు, భోగ గణేష్ ,సురపల్లి వాసు ,కొంగరి దేవేందర్ , మద్దెలమ్మ దేవాలయ అధ్యక్షుడు సూరపల్లి రాము, ఉపాధ్యక్షులు లు చింతకింది దామోదర్, ప్రధాన కార్యదర్శి కడవేరు రామ్ ,కోశాధికారి తడక వెంకటేష్ ,సహాయ కార్యదర్శి సీతా రాజేందర్, యూత్ కాంగ్రెస్ నాయకులు అరవింద్ ,గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# పిల్లాయిపల్లి కాలువ ద్వారా రైతులకు సాగునీరు అందించాలి

## – సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా




భూధాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : పిల్లాయిపల్లి కాలువలోకి వెంటనే నీటిని విడుదల చేసి రైతులకు సాగునీరు అందించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా అన్నారు.గురువారం భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని సిపిఎం మండల కార్యాలయంలో పార్టీ మండల కమిటీ సమావేశం మండల కమిటీ సభ్యులు పత్తి బిక్షపతి అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ భూదాన్ పోచంపల్లి, చౌటుప్పల, చిట్యాల మండలంలోని రైతాంగానికి కీలకంగా సాగుకు ఉపయోగపడుతున్న పిలాయిపల్లి కాలువ మరమ్మతులు వెడల్పు, లోతు కోసం నీటిని బందు చేసి నెల రోజులలో పూర్తి చేసి సాగు నీటిని విడుదల చేసి ఇస్తామని చెప్పి ఇస్తామని మాట తప్పారని, మరోసారి ఈనెల 24న అందిస్తామని చెప్పిన అధికారులు ఎందుకు నీటిని విడుదల చేయడం లేదని ప్రశ్నించారు..? ఇప్పటికే రైతులు అనేకమంది నార్లు పోసుకొని నీటి కోసం ఎదురుచూస్తున్నారని, నారు ముదిరిపోయే ప్రమాదం ఉంది అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మరోసారి ప్రకటించిన విధంగా ఒకటవ తేదీన తక్షణం నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే రైతాంగాన్ని సమీకరించి ఆందోళన చేపడుతామని నర్సింహ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వము అందరికీ ఇందిరమ్మ ఇళ్ల ఇస్తామని చెప్పి కొందరికే ఇవ్వడం ఎట్లా కరెక్టని ప్రశ్నించారు. ఇప్పటికైనా గ్రామాలలో అర్హత ఉండి దరఖాస్తు చేసుకొన్న ప్రతి ఒక్కరికి రాజకీయాల కతీతంగా ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలని నర్సింహ కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, మాజీ డివిజన్ కార్యదర్శి గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, ప్రసాదం విష్ణు, గూడూరు బుచ్చిరెడ్డి, అందెల జ్యోతి, మండల కమిటీ సభ్యులు కృష్ణారెడ్డి, నెల్లికంటి జంగయ్య, కలుకూరి బిక్షపతి పాల్గొన్నారు.

# పర్మిషన్ లేని పాఠశాలను సీజ్ చేయాలి

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ ఆఫీస్‌లో డిఏఓకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటీ సభ్యుడు మూడవత్ జగన్ నాయక్ మాట్లాడుతూ మిర్యాలగూడ డివిజన్ పరిధిలో పుట్టగొడుగులెక్క పర్మిషన్ లేని పాఠశాలలు ప్రారంభించి విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి వేలాది రూపాయలు ఫీజుల పేరుతో తల్లిదండ్రుల రక్తాన్ని తాగుతున్న పట్టించుకోని విద్యాశాఖ అధికారులు తక్షణమే పర్మిషన్ లేని పాఠశాలపై చర్యలు తీసుకొని యజమాన్యం పై క్రిమినల్ కేసులు పెట్టాలని కోరారు. అదేవిధంగా పట్టణంలో ఉన్న ప్రైవేట్ పాఠశాలల యజమాన్యం తమ ఇష్టానుసారంగా ఆకర్షణీయమైన పదాల పేర్లతో వేలాది రూపాయలతో పుస్తకాలను అంగట్లో సరుకు లెక్క అనుకుంటున్నా పట్టించుకోని విద్యా అధికారులు అదేవిధంగా స్కూల్ యూనిఫామ్ స్కూల్లోనే అమ్ముతున్న విద్యాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోపోవడం సిగ్గుచేటు అన్నారు. కావున తక్షణమే విద్యార్థుల తల్లిదండ్రుల నుండి పుస్తకాలు స్కూల్ యూనిఫామ్ పేర్లతో వేలాది రూపాయలు వసూలు చేస్తున్న పాఠశాల పై చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులందరికీ పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు అందించాలని, రెండు జతల యూనిఫాం ఇవ్వాలని కోరారు లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బిస్మిల్లా మోహన్, సర్దార్ రాజు, బన్నీ, సిపాయి పాల్గొన్నారు.




# రోడ్డు ప్రమాదంలో తండ్రి మృతి

## కూతురుకు గాయాలు... బచ్చన్నగూడేంలో విషాదం..

కనగల్, మేజర్‌న్యూస్ ః మండలంలోని బోయినపల్లి గ్రామపంచాయితీ పరిధిలోని కుమ్మరిగూడేం స్టేజీ సమీపంలో చండూరు-కనగల్ ప్రధాన రహదారిపై బుధవారం రాత్రి బైక్‌ను ఢీకొట్టిన ప్రమాదంలో తండ్రి మృతి చెందగా కూతురుకు తీవ్రగాయాలైనవి ఇందుకు సంబందించి కనగల్ ఎస్ఐ విష్ణుమూర్తి తెలిపిన వివరాల ప్రకారం..మండలంలోని బచ్చన్నగూడేం గ్రామానికి చెందిన పల్లెబోయిన సత్తయ్య(40) సూర్యపేటలో పరీక్షరాసి వస్తున్న తన రెండో కూతురు కావేరిని రాత్రి 8గంటల సమయంలో కనగల్ బస్టాండ్ వద్ద బైక్ ఎక్కించుకుని ఇంటికి తిరుగు ప్రయాణంలో మార్గమధ్యలో కుమ్మరిగూడేం స్టేజీ వద్ద చండూరు మండలం తాస్కానిగూడేం గ్రామానికి చెందిన వంగూరి బిక్షమయ్య ఆజాగ్రతతో అతివేగంగా ట్రాక్టర్ నడుపుతూ వచ్చి సత్తయ్య బైక్‌ను బలంగా ఢీకోట్టాడు. ఈ ప్రమాదంలో సత్తయ్య కిందపడడంతో సత్తయ్య పై నుంచి ట్రాక్టర్ వెల్లగా తీవ్రగాయాలు అయినవి.వెనక కూర్చున్న కూతురు కావ్యకు తీవ్రమైన గాయాలు అయినవి. అనంతరం 108లో ఇరువురిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అప్పటికికై సత్తయ్య మృతి చెందినట్లు దృవికరించారు.గాయాలైన కావ్యకు చికిత్స అందిస్తున్నారు.పోస్టుమార్టం అనంతరం మృత దేహంను బందువులకు అప్పచెప్పారు.భార్య అలివేలు పీర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

# సుభాష్ శుక్లాకు ఆక్స్‌ఫర్డ్ సెల్యూట్



చిట్యాల, మేజర్‌న్యూస్ : రోదసిలోకి అడుగుపెట్టిన రెండవ భారతీయుడు సుభాష్ శుక్లాకు నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణంలోని ఆక్స్‌ఫర్డ్ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆయనను అభినందిస్తూ సెల్యూట్ చేశారు. గురువారం రోజున పాఠశాల ప్రార్థన సమయంలో భారీ జాతీయ పతాకాన్ని చేత భూమిన బాలలు శుభాష్ శుక్లా విజయానికి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్కూల్ వ్యవహర్త పెద్ది నరేందర్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో భారత ఖ్యాతిని చాటి చెప్పిన శుభాష్ శుక్ల భారతీయులందరికీ ఆదర్శప్రాయుడని కొనియాడారు. దేశం యావత్తు గర్వించ దగిన రోజును శుక్లా లిఖించారని అన్నారు. చిన్న తనం నుండి తను కన్న కలలను నిజం చేసుకున్న ఆయన గొప్ప ధన్య జీవి అని అన్నారు. ఆయన జీవిత చరిత్ర ప్రతి విద్యార్థి కి ఆదర్శమని అన్నారు. భారత దేశం సాంకేతికంగా, ఆర్థికంగా, సామాజికంగా గణనీయమైన అభివృద్ధినీ సాధిస్తుందని నరేందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది నర్రా బిక్షం రెడ్డి, నమ్ముల ఆనందకుమార్, షేక్ షేమిమున్నీసా బేగం, పుల్లెంల సంతు, గణేష్, ఎస్ జ్యోతి, ఎం ధనలక్ష్మి, ఆసియా, ఎం మాధవి, కే.మౌనిక, ఎస్.కీర్తి, ఎన్ లింగస్వామి, బి.స్వప్న, బి సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# టీబీ వంద రోజుల కార్యక్రమం

చిట్యాల, మేజర్‌న్యూస్ : టీబీ ముక్త్ భారత్ వంద రోజుల కార్యక్రమం బుధవారం ఉరుమడ్ల గ్రామంలో నిర్వహించారు. ఇందులో ఇప్పటి వరకు 409 మందికి స్క్రీనింగ్ చేశారు. అందులో ఏడు మందికి ఎక్స్రే టెస్ట్‌కి రిఫర్ 102 వెహికల్ లో పంపించడం జరిగింది. 20 మందికి నాట్ శాంపిల్స్ సేకరించడం జరిగింది. మిగతా వారందరికీ కూడా బీపీ,షుగర్ వ్యాధులు స్క్రీనింగ్ చేసి మందులు సరఫరా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఈసం వెంకటేశం, సామాజిక ఆరోగ్య అధికారి నర్సింగ్ రావు, టి.బి సూపర్వైజర్ అజయ్, సూపర్వైజర్ వెంకటరమణ, ఉరుమడ్ల గ్రామ మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ డాక్టర్ మాధవి, ఆరోగ్య కార్యకర్తలు స్వరాజ్యలక్ష్మి, రిబ్కా, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.



# మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి




హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి భవిష్యత్తును ధృడంగా నిర్మించుకోవాలని సిఐ చరమందరాజు సూచించారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం పట్టణంలో సిఐ చరమందరాజు ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలన అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ యువతీయువకుల డ్రగ్స్‌కు అలవాటుపడి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిడివో లావణ్య, ఎంఈవో సైదానాయక్, సిడిపివో వెంకటలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

***గరిడేపల్లి :*** మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని ఎంపిడివో సరోజ




కోరారు. గురువారం మండల కేంద్రంలో మాదక ద్రవ్యాల నిర్మూలన సదస్సులో భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిజ్ఞ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. యువత మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. మంచి ఉద్యోగాలు సాధించి తోటి వారికి ఆదర్శంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈవో చత్రునాయక్, ఎస్ఐ చలికంటి నరేష్, డాక్టర్ నరేష్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రేవతి, అంగన్‌వాడి టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

***నేరేడుచర్ల :*** డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా



ఉండి ఉజ్వల భవిష్యత్తులకు బాటలు వేసుకోవాలని బిఆర్ఎస్ నాయకులు రాపోలు నవీన్‌కుమార్ అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దినోత్సవం పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మాదక ద్రవ్యాల నిర్మూలన అందరి బాధ్యత అన్నారు. విద్యార్థులు జీవితంలో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదువుపై దృష్టి పెట్టి లక్ష్యాన్ని చేరుకునేలా ప్రణాళికలు సిద్ధం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వెంకటరమణ, షోయబ్, నాగరాజు, ఇంజమూరి రాజేష్, సతీష్, పేరుమాళ్ల సతీష్ పాల్గొన్నారు.






***హాలియా :*** నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు హాలియా సెంటర్లో విద్యార్థులతో భారీ ర్యాలీ యాంటీ డ్రగ్ అవేర్నెస్ చేయడం జరిగినది. మత్తు పదార్థాల వ్యతిరేక వారోత్సవాల్లో భాగంగా హాలియా యువకులకు, విద్యార్థులకు స్థానిక హాలియా సీఐ సతీష్ రెడ్డి, ఎస్సై సాయి ప్రశాంత్ అవగాహన కార్యక్రమం హాలియా సెంటర్లో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ, ఎస్సై మాట్లాడుతూ విద్యార్థు లకు యువకులకు మత్తు పదార్థాల తీసుకోవడం వలన జరిగే నష్టాలపై అవగాహన కల్పిస్తూ అవి సమాజానికి ప్రమాదం అని అన్నారు. మత్తు పదార్థాల ద్వారా జరిగే దుష్పరిణామాలను విద్యా ర్థులకు వివరించడం జరిగినది. స్త్రీలను, పెద్దవారిని గౌరవించడం చిన్న పిల్లలను ప్రేమించడం నేర్చుకోవాలని అన్నారు. అనంతరం యువకులు, విద్యార్థులతో మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో యువకులు విద్యార్థులు, అధికారులు, రాజకీయ నాయకులు ఐడి పార్టీ శ్రావణ్ కుమార్ బృందం తదితరులు పాల్గొన్నారు.

***నిడమనూరు :*** ప్రతి పౌరుడు మాదకద్రవ్యాల నియంత్రణలో భాగస్వామ్యులవ్వాలని





నిడమనూరు ఎస్ఐ ఉప్పు సురేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారి, మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం, జిల్లా పరిషత్ పాఠశాలలో మాదకద్రవ్యాల నిర్మూలనపై ఎస్ఐ సురేష్ స్థానిక పౌరులకు అవగాహన కల్పించారు. అనంతరం పోలీసు శాఖ ఆధ్వర్యంలో స్థానిక పాఠశాలల విద్యార్థులు, నాయకులతో ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించి మాదకద్రవ్యాలు వద్దు జీవితం ముద్దు అని నినాదాలు చేశారు. నల్గొండ ఎస్.పి శరత్ చంద్ర పవార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మిషన్ పరివర్తన్‌లో భాగంగా యువతే మన దేశ భవిత అనే అంశంపై ఎస్ఐ సురేష్ మాట్లాడారు. మాదకద్రవ్యాల నిర్మూలనతో ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని తాసిల్దార్ జంగాల కృష్ణయ్య అన్నారు. యువత పాదకద్రవ్యాల బారిన పడకుండా ఉన్నత శిఖరాలకు చేరుకునే దిశగా అడుగులు వేయాలని ఎంఈఓ రావూరి వెంకన్న అన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లల క్రమ శిక్షణ, అలవాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం అన్నారు. అనంతరం ఎస్ఐ సురేష్ విద్యార్థులు స్థానికులతో కలిసి మానవ హారం ఏర్పాటు చేసి మాదాకద్రవ్యాల నిర్మూలనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సందీప్, కానిస్టేబుల్‌లు రమేష్ నాయక్, నగేష్, మహేష్, హనుమ నాయక్ ముంగి శివ మారయ్య, కొండా శ్రీనివాస్ రెడ్డి, జర్నలిస్ట్ బత్తుల సూరయ్య, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

***గుర్రంపోడ్ :*** ప్రజలు డ్రగ్స్ భూతాన్ని తరిమికొట్టాలని ఎస్ఐ పసుపులేటి మధు





కోరారు. గురువారం గుర్రంపోడు మండల కేంద్రంలో మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, యువత డ్రగ్స్ మహమ్మారికి దూరంగా ఉండే విధంగా చూసుకోవాలని కోరారు. మాదక ద్రవ్యాల రహిత మండలంగా గుర్రంపోడ్ ని తీర్చి దిద్దాలన్నారు. డ్రగ్స్ వినియోగంతో యువత విద్యార్థి జీవితాలు నిర్వీర్యం అవుతాయని, తల్లిదండ్రులు పిల్లల నడవడిక మాటల తీరును గమనిస్తూ ఉండాలన్నారు. గంజాయి, డ్రగ్స్ ఎక్కడైనా విక్రయించినట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని, చెప్పిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

***మోత్కూర్ :*** విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలై తమ జీవితాలను బుగ్గిపాలు




చేసుకొని తల్లిదండ్రులకు శోకం మిగిల్చవద్దని స్థానిక సీఐ సి వెంకటేశ్వర్లు కోరారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలనిరోధం పై నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. యువత విద్యార్థులు చెడు వ్యసనాలకు త్వరితంగా ఆకర్షితులయ్యే అవకాశం ఉందని వాటి దూరంగా ఉండి సంకల్పబలంతో సమాజం గుర్తించేలా ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని జీవితంలో స్థిరపడాలని కోరారు. మాదకద్రవ్యాల విని యోగం వల్ల కలిగే అనర్థాలను చట్ట ప్రకారం శిక్షలను గూర్చి వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. అవగాహన సదస్సు అనంతరం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఇన్ ఛార్జ్ ప్రిన్సిపాల్ పి విజయలక్ష్మి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ప్రొబేషనరీ ఎస్ఐ నోయల్ రాజు, జిల్లా లీగల్ సర్వీ సెస్ అథారిటీ ప్రతినిధి కురుమేటి యాదగిరి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కె.నరసింహారెడ్డి, లెక్చరర్లు వై.నర్సిరెడ్డి, ఏం పరశురాములు, సిహెచ్ లింగస్వామి, బి.వెంకట్ రెడ్డి, ఎం.సుజాత, బి.నర్సింహా, ఎం.భాగ్యలక్ష్మి, డి.మంజుల తదితరులు పాల్గొన్నారు.

***కోదాడ :*** డ్రగ్స్ మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా కోదాడ బాలుర ఉన్నత పాఠశాల




విద్యార్థులచే గురువారం ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ పట్టణంలో ప్రధాన రహదారి మీదుగా సాగింది. ర్యాలీలో పాల్గొన్న డీఎస్పీ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ తో పాటు ఇతర మాదకద్రవ్యాలు వల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు. ఎవరైనా ట్రక్స్ నువ్వు అమ్మిన తీసుకున్న పోలీసులకు సమాచారం అందించాలని వారి పేర్లు గుట్టుగా ఉంచుతామని తెలిపారు. అనంతరం మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ శివ శంకర్ నాయక్, ఎంఈఓ సలీం షరీఫ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

***చింతపల్లి :*** విద్యార్థులు చెడు వ్యసనాలకు లోను కాకుండా పాఠశాలకు,




తల్లిదండ్రులకు పేరు తేవాలని, చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని నల్లగొండ జిల్లా చింతపల్లి ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి సూచించారు. గురువారం మాల్ సాగర్ పై స్కూల్ విద్యార్థులచే భారి ర్యాలీ నిర్వహించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన వారోత్సవాల్లో భాగంగా చింతపల్లి ఎస్సై రామ్మూర్తి ఆధ్వర్యంలో గంజాయి, మత్తుపదార్థాల నియంత్రణ పై విద్యార్థులకు ర్యాలీ నిర్వహించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎస్ఐ రామ్మూర్తి విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని, లక్ష సాధన దిశగా అడుగులు వేయాలని, విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని, మత్తు పదార్థాలైన గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు తీసుకుంటే భవిష్యత్తు అంధకారం అవుతుందని సూచించారు. కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలకు చేరుకుని తల్లిదండ్రులకు, పాఠశాలకు, గురువులకు మంచి పేరు తేవాలని సూచించారు. మీ కాలనీ, మీ చుట్టూ ప్రక్కల ప్రాంతంలో ఎక్కడైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లయితే పోలీస్ దృష్టికి తీసుకురావాలన్నారు. సమీప పోలీస్ స్టేషన్, 112 టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం అందించిన వివరణ గోప్యంగా ఉంచబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎస్సై ముత్యాల రామ్మూర్తి, పోలీస్ సిబ్బంది, సైదయ్య, రూప్సింగ్, శాంతినికేతన్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ బోదాస్ శ్రీనివాస్, విద్యార్థులు, మాల్ ది రెయిన్బో గ్రూప్ ఆఫ్ స్కూల్ పాఠశాల విద్యార్థులు, జడ్పిహెచ్ఎస్ విటినగర్ విద్యార్థులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు

### తహసిల్దార్ గుగులోతు దేశ్యనాయక్



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : గ్రామాలలో క్షేత్రస్థాయిలో ప్రత్యేక దృష్టి సారించి నిరుపేద కుటుంబాల అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తామని తాసిల్దార్ గూగులోతు దేశ్యనాయక్ అన్నారు.గురువారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో గతంలో 22 ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలను అందజేసినట్లు గురువారం 123 ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. రెండో విడతలో 82 ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను అందజేయనున్నట్లు తెలిపారు. వాసాలమర్రి గ్రామంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను ఇస్తామని, రానివారు అధైర్యపడవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రఘు రామారావు, పంచాయతీ కార్యదర్శులు బైండ్ల మధు, శ్రీనివాస్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బాబు, కారోబర్ పలుగుల ప్రశాంతి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# హక్కుల సాధన కోసం గొర్లకాపర్లు ఐక్యం కావాలి

### రాష్ట్ర కార్యదర్శి ఉడుత రవీందర్



చివ్వెంల, మేజర్‌న్యూస్ ః గొర్రెలు మేకల పెంపకం దారులు తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడి సాధించుకోవాలని, దురాజుపల్లి లింగమంతుల స్వామి పండుగను రాష్ట్ర పండుగగా గుర్తించాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్ పిలుపునిచ్చారు. గురువారం ఆ సంఘం సూర్యాపేట జిల్లా 3వ మహాసభ దురాజుపల్లి లింగమంతుల స్వామి గుడి దగ్గర జిల్లా అధ్యక్షులు కడం లింగయ్య అధ్యక్షతన జరిగింది. మహాసభకు ముందు సంఘం జెండాను ఆవిష్కరించి, రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సంతాప తీర్మానం చేసి మౌనం ప్రకటించారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ గొర్ల కాపరులు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ గొర్రెలు పంపిణీ చేస్తామని ప్రకటించి సగం మందికి పంపిణీ చేసి, మిగతా సగం మందిని డీడీలు కట్టించుకుని పంపిణీ చేయకుండా మోసం చేసిందని గుర్తు చేశారు. ప్రభుత్వం గొర్రెల కాపర్లు అకౌంట్లో రెండు లక్షల నగదు బదిలి చేయాలని, ప్రమాద వశాత్తు మరణించిన వారికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంఘం జిల్లా కార్యదర్శి వీరబోయిన రవి గత మహాసభ నుండి ఈ మహాసభ వరకు మూడు సంవత్సరాల కాలంలో జరిగిన కార్యక్రమాల రిపోర్టును మహాసభలో ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి ఉడుత రవీందర్, రాష్ట్ర సహాయ కార్యదర్శి బొల్లం అశోక్, రాష్ట్ర కమిటి సభ్యులు వజ్జె వినయ్, జిల్లా నాయకులు కంచగట్ల శ్రీనివాస్, బొల్లం గోపాలకృష్ణ, వీరబోయిన సైదులు, పిల్లి వీరమల్లయ్య, ఉప్పుల రమేష్, సైదులు, బట్టు కొమరయ్య, దాసరి లింగయ్య, మున్న బిక్షం, సింగం వెంకన్న, కన్నబోయిన ఎర్రయ్య, వెంకన్న, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః పారిశుద్ధ్య కార్మికుల మెరుగైన ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో వందరోజు ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య, మున్సిపల్ సిబ్బందికి లింగగిరి పిహెచ్‌సి వైద్యులచే ఆరోగ్య ఇబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్‌నాయక్ మాట్లాడుతూ సమాజంలో పరిశుభ్రమైన వాతావరణాన్ని నిర్వహించడంలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర కీలకమైందని వారి ఆరోగ్యం పట్ల మున్సిపల్‌శాఖ తీసుకుంటున్న చర్యలు హర్షించదగ్గ విషయ మన్నారు. వైద్యశిబిరంలో 96 మంది మున్సిపల్ సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, ప్రతి ఒక్కరికి బీపీ,షుగర్ పరీక్షలతో పాటు 45 మందికి థైరాయిడ్, కిడ్నీ, కొలెస్ట్రాల్ ఇతర పరీక్షల నిమిత్తం సూర్యాపేట టీ హాబ్‌కు పంపినట్లు తెలిపారు. మున్సిపాలిటి పరిధిలో దోమల నివారణ, డ్రైడే కార్యక్రమాల్లో అనుక్షణం సహకరిస్తున్న లింగగిరి పిహెచ్‌సి సిబ్బందిని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి ఘనంగా సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో డాక్టర్ యశ్వంత్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ అశోక్, సిహెచ్‌వో పద్మ, సుమిత్ర, పిహెచ్ఎన్ నూర్జనహాన్‌భేగం, నర్సింగ్ అధికారులు రత్నమేరీ,శివకుమార్,ఎల్‌టీ రమేష్, ఇందిరాల రామకృష్ణ, ఉదయగిరి శ్రీనివాసు, విజయశ్రీ, ప్రశాంతి, వరలక్ష్మి, ఆశా కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

### నిబంధనలకు విరుద్ధంగా

# పుస్తకాలు, యూనిఫామ్‌లు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటాం

### - మండల విద్యాధికారి టి.మల్లేష్

మునుగోడు, మేజర్‌న్యూస్ : నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలలో పుస్తకాలు యూనిఫామ్‌లు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటాం అని మండల విద్యాధికారి టి.మల్లేష్ హెచ్చరించారు. గురువారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మునుగోడు మండల కేంద్రంలో కైరలీ ప్రైవేటు పాఠశాలలో అక్రమంగా అమ్ముతున్న పుస్తకాలను, యూనిఫామ్ పట్టుకోని సీజ్ చేశారు.అనంతరం సంఘం జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ మాట్లాడుతు ప్రైవేటు విద్యాసంస్థలలో పుస్తకాలను, యూనిఫామ్ లను ఇష్టారాజ్యంగా అమ్ముతూన్నారని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల దగ్గర అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పుస్తకాలు, యూనిఫామ్, డైరీ అమ్మకూడదు అని ఉన్నప్పటికీ అక్రమంగా అమ్ముతూ విద్యార్థుల దగ్గర దోచుకుంటున్నారని ఆరోపించారు. ప్రైవేటు విద్యాసంస్థలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రైవేటు విద్యాసంస్థలలో పుస్తకాలు యూనిఫామ్ లు అమ్మడాన్ని నియంత్రించకపోతే దాడులు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల గోపగోని ఉదయ్, సాయికృష్ణ, నాగరాజు, రాజు, శంకర్, రాంచరణ్, దశరథ తదితరులు ఉన్నారు.



# దొంగచాటుగా నిర్వహించే బెల్ట్ షాపుల పై ఉక్కుపాదం

### - ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

### - మరోమారు బెల్ట్ షాపుల పై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తాం



మునుగోడు, మేజర్‌న్యూస్ : గ్రామాలలో దొంగచాటుగా నిర్వహించే బెల్ట్ షాపులపై ఉక్కుపాదం మోపుతాం అని మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ వ్యాప్తంగా మరోమారు బెల్ట్ షాపుల నిర్వహణ పై స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని నిర్ణయించారు. అనంతరం బెల్ట్ షాపులపై నిర్వహించిన సమావేశంలో అధికారులకు దిశా నిర్దేశం చేశారు. గ్రామాలలో అక్కడక్కడా దొంగచాటుగా బెల్ట్ షాపులు నిర్వహించే వారిపై కఠినంగా వ్యవహారించాలని పోలీసులకు సూచించారు. మరోమారు గ్రామాలలో స్పెషల్ డ్రైవ్ చేపట్టి ఉక్కుపాదం మోపాలన్నారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలు తెలుసుకోడానికి ఇటీవల పలివెల గ్రామంలో పర్యటన చేపట్టిన సందర్భలో పలువురు మహిళలు గ్రామంలో దొంగచాటుగా బెల్ట్ షాపులు నిర్వహిస్తు మద్యం అమ్ముతున్నారని దృష్టికి తీసుకొచ్చారన్నారు. గ్రామాలలో దొంగచాటుగా బెల్ట్ షాపులను నిర్వహిస్తున్నారని మీ దృష్టికి వస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని, బెల్ట్ షాపులు నిర్వహించే వాళ్ళపైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మునుగోడు మండలంలోని గ్రామాల్లో ఎంతమంది దొంగచాటుగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారో జాబితా సిద్ధం చేయాలని పోలీసులను ఆదేశించారు. మద్యం ఎక్కువగా తీసుకోవడం వల్ల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, ముఖ్యంగా యువత చెడు వైపు వెళ్లడానికి మద్యం కారణమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మునుగోడు నియోజకవర్గంలో యువత చెడు వ్యసనాలకు పాల్పడకుండా ఉండడానికే బెల్ట్ షాపుల నిర్మూల, గంజాయి మాదకద్రవ్యాల నిర్మూలనను కఠినంగా చేపడుతున్నామని అన్నారు. బెల్ట్ షాపులు నిర్మూలించిన తర్వాత గ్రామాలలో ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొందని ఆ వాతావరణాన్ని మరింత పటిష్టంగా ముందుకు తీసుకెళ్లడానికి అనునిత్యం ప్రయత్నం చేస్తూనే ఉంటామన్నారు.

# సద్దల చెరువును పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలి

### రాష్ట్ర పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి



సూర్యాపేట కలెక్టరేట్, మేజర్ న్యూస్ ః సూర్యాపేట పట్టణంలోని సద్దల చెరువును పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రతిపాదనలు రూపొందించాలని రాష్ట్ర పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌తో కలిసి రాష్ట్ర పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి సద్దల చెరువును సందర్శించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సద్దల చెరువు ప్రధాన ప్రవేశం వద్ద బతుకమ్మ ఘాట్, బోటింగ్, పిల్లలకి ఆడుకునేందుకు సామాగ్రి, అలాగే జాతీయ రహదారి వద్ద ఉన్న 5 ఎకరాల స్థలంలో ప్రజలకు వినోదం కల్గించేలా పార్క్ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. సద్దల చెరువు బండ్‌పై మొక్కలకు పోషణ లేకపోవడం చూసిన చైర్మన్ వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కమీషనర్‌కు ఆదేశించారు. పిల్లలకు, పెద్దలకు ఆహ్లాద వాతావరణం కనిపించాలని, పిల్లలు ఇంటిని మరచిపోయేలా ట్యాంక్‌బండ్ తీర్చిదిద్దాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ అధికారి విద్యాసాగర్, ఆర్డీఓ వేణుమాధవ్, ఇరిగేషన్, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

సూర్య



# కోదాడ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

## ఆగి ఉన్న లారీని వెనకనుంచి ఢీ కొట్టిన కారు ఏపీలోని కోనసీమ జిల్లా ఆలమూరు ఎస్ఐ, కానిస్టేబుల్ అక్కడికక్కడే మృతి. మరోకానిస్టేబుల్‌కు డ్రైవర్‌కు తీవ్ర గాయాలు.





కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ సుమింపంలోని విజయవాడ రోడ్డులో ఉన్న దుర్గాపురం వద్ద గురువారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు ఎస్సై ఇద్దరు కానిస్టేబుల్‌తో కలిసి ఒక కేసు విషయంపై విచారణకు హైదరాబాద్‌కి వెళ్తుండగా తెల్లవారుజామున దుర్గాపురం సమీపనికి రాగానే రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని వెనకనుంచి కారు ఢీ కొట్టింది. అక్కడికక్కడే ఎస్ఐ శేఖర్, కానిస్టేబుల్ జీవన్ లు అక్కడికక్కడే మృతి చెందారు. మృతదేహాలను బయటకు తీసేందుకు పోలీసులు అరగంటకు పైగా శ్రమించవలసి వచ్చింది. కాగా కార్లో ప్రయాణిస్తున్న మరో కానిస్టేబుల్ స్వామి డ్రైవర్ రమేష్‌లకు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం కోదాడ ప్రభుత్వ ఆసుపత్రి తరలించి పరిస్థితి విషమించడంతో విజయవాడకు తరలించారు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# కోదాడ సహకార సంఘాన్ని సందర్శించిన టెస్కాబ్ అధికారులు



కోదాడ, మేజర్‌న్యూస్ : వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాలతో పాటు వాణిజ్య బ్యాంకులకు దీటుగా అన్ని రకాల రుణాలు మంజూరు చేసి సహకార సంఘాలు అభివృద్ధిలో ముందుండాలని టెస్కాబ్ అధికారులు విజయ శంకర్, సంపత్ కుమార్‌లు తెలిపారు. గురువారం కోదాడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని శిక్షణలో భాగంగా ఉమ్మడి జిల్లాలో పనిచేస్తున్న పిఎసిఎస్ ఉద్యోగులతో కలిసి సందర్శించారు. అనంతరం చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. వ్యవసాయ రుణాలు మాత్రమే కాకుండా ఎంఎస్ఎంఇ పారిశ్రామిక, గృహభివృద్ధి, వర్తకులకు అప్పులు, క్యాష్ క్రెడిట్ లు, విద్య రుణాలు, వ్యవసాయేతర అప్పులు, మల్టీపర్పస్ రుణాలు బ్యాంకు ద్వారా మంజూరు చేస్తే సంఘాలు అభివృద్ధి బాటలో నడుస్తాయని తెలిపారు. రైతులు, పాలకవర్గ సభ్యులు, సిబ్బంది అందరి సమిష్టి కృషితోనే సంఘాలు అభివృద్ధి బాటలో నడుస్తాయన్నారు. అనంతరం కోదాడ సంఘం నిర్మించిన గోదాములను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ కొండా సైదయ్య, వైస్ చైర్మన్ బుడిగం నరేష్, ఏజిఎం పి వెంకటేశ్వర్లు, మేనేజర్ అశోక్, ఫీల్డ్ ఆఫీసర్ రామకృష్ణ, సొసైటీ డైరెక్టర్లు గుండా పునేని ప్రభాకర్ రావు, పార్వతి, సీఈఓ మంద వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజానాట్యమండలి 50 వార్షికోత్సవాలను జయప్రదం చేద్దాం

## తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కే.శ్రీనివాస్



కోదాడ, మేజర్‌న్యూస్ : ప్రజానాట్యమండలి 50 వార్షికోత్సవాలను జయప్రదం చేసేందుకు ప్రతి కళాకారుడు కృషి చేయాలని తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కే.శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం కోదాడలోని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆఫీసులో జరిగిన తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా స్థాయి కళాకారుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ సామాజిక రుగ్మతలపై సమరభేరి మ్రోగించి, ప్రజలను చైతన్య పరచి పాలకులు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల పట్ల ఎప్పటికప్పుడు నూతన కళారూపాలు తయారు చేస్తూ ప్రజలను సమీకరించి పాలకుల విధానాలపై విప్లవ శంఖం పూరించింది ప్రజానాట్యమండలి అని ఆయన అన్నారు. సమావేశానికి దొంత గాని సత్యనారాయణ అధ్యక్షత వహించగా ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల మల్లయ్య కార్యకలాపాల నివేదికను ప్రవేశపెట్టారు. సమావేశంలో ప్రజానాట్యమండలి జిల్లా ఇన్చార్జి ధూళిపాళ ధనుంజయ నాయుడు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాస్,సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్కే లతీఫ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపన బోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో తొలి బోనం

## - గ్రామ దేవతలైన అమ్మవార్లకు నైవేద్యం సమర్పణ

*భువనగిరి జిల్లా బ్యూరో*

రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ దేవతలకు కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో తొలి బోనం సమర్పించే ఆనవాయితీ లో భాగంగా గురువారం జిల్లా కేంద్రంలోని గ్రామ దేవతలకు తొలి బోనంతో నైవేద్యం సమర్పించారు. అమ్మవార్లకు కుమ్మర్లు సమర్పించే నైవేద్యంతో రాష్ట్రవ్యాప్తంగా బోనాల పండుగ ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం అధ్యక్షులు తాడూరు అంజయ్య, మేస్త్రి కార్యదర్శి తాడూరి బాల శంకర్, కోశాధికారి తాడూరి రాజ్ కుమార్ కుమ్మర సంఘం నాయకులు తాడూరి కిష్టయ్య తాడూరు, చంద్రయ్య ,తాడూరి మల్లేష్ ,మరికొండ మల్లేష్, తాడూరు సత్యనారాయణ, తాడూరి పోచయ్య చిన్నగారి కృష్ణ ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోత్నక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ లు పోతం శెట్టి వెంకటేశ్వర్లు , బర్రె జహంగీర్ ,పీసీసీ డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాడూరి నర్సింహా మాజీ కౌన్సిలర్ లు తాడూరి బిక్షపతి ,కైరం కొండ వెంకటేష్ , వడిచర్ల లక్ష్మీ కృష్ణ యాదవ్, వెల్దుర్తి రఘునాథ్ ,రత్నపురం బలరాంలతో పాటు కుమ్మర సంఘం నాయకుడు, సభ్యులు పాల్గొన్నారు.

# ఏరియా ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందించాలి

## - ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శ బట్టుపల్లి అనురాధ

*భువనగిరి జిల్లా బ్యూరో*

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో ఉన్న సమస్యలపైఅఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సర్వే చేయడం జరిగింది. ఈ సర్వేలో అనేక సమస్యలు వచ్చాయి. వాటిలో హాస్పటల్లో ఐసీయూలో పేషెంట్స్కు అవసరమయ్యే పరికరాల అందుబాటులో లేనందున ఎమర్జెన్సీ సమయంలో గాంధీ, ఉస్మానియా ఆసుపత్రులకు తరలించడం జరుగుతుంది అని ఆసుపత్రిలో నిర్మాణం జరుగుతున్నటువంటి రెండవ ఫ్లోర్ బిల్డింగును త్వరగా పూర్తిచేసి పేషంట్ల సౌకర్యార్థం వార్డులను పెంచే విధంగా పూర్తి చేయాలని అన్నారు. అదేవిధంగా వర్షాకాలం సందర్భంగా ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా ఏర్పాటు చేయాలి. పేషెంట్స్ కు ఇచ్చే భోజనం మెనూ ప్రకారం వారికి అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కల్లూరి నాగమణి, జిల్లా కమిటీ సభ్యురాలు మాయ రాణి, పట్టణ కమిటీ సభ్యులు గంధ మల్ల బాలమణి, కొత్త లలిత తదితరులు పాల్గొన్నారు.

## అర్హత గల విద్యార్థులకు మాత్రమే

# బిఏఎస్ మొదటి తరగతి అడ్మిషన్లు ఇవ్వాలి

## - నాగారం శంకర్

*భువనగిరి జిల్లా బ్యూరో*

కలెక్టర్ కార్యాలయంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్‌ని కలిసి వినతిపత్రం సమర్పించిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ నాగారం శంకర్. నిరుపేద ఎస్సీ విద్యార్థుల కోసం నాణ్యమైన విద్యను అందించడంలో భాగంగా ప్రభుత్వం ఎస్సీ విద్యార్థుల కోసం బిఏఎస్ పథకం అమలు చేస్తున్నది. ఈ పథకంలో చేరాలని విద్యార్థులకు బోనఫైడ్ సర్టిఫికెట్(నర్సరీంఎల్.కె.జి ఠయు.కె.జి) ఉంటేనే సీట్లు ఇవ్వాలని కోరడం జరిగింది. ఈ పథకంలో చేరేందుకు దరఖాస్తు చేసుకునే దరఖాస్తు ఫారంలో విద్యార్థులు జత చేయవలసిన పత్రాలలో బోనఫైడ్ ఉన్నా కానీ కొంతమంది రాజకీయ నాయకులు జీవోలో బోనఫైడ్ ఇవ్వాలని లేదని అధికారులపై ఒత్తిడి చేస్తూ అర్హత లేని (అంగన్వాడీలలో) చదువుతున్న విద్యార్థులకు సీట్లు ఇవ్వాలని కోరుతున్నారు. కావున అధికారులు విద్యార్థుల అర్హతలను బట్టి సీట్లు ఇవ్వాలని కోరడం జరిగింది

# విద్యార్థులు చెడు అలవాట్లకు బానిస కాకూడదు

## - కలెక్టర్ హనుమంతరావు

*భువనగిరి జిల్లా బ్యూరో*



మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, యువత చెడు మార్గాల పట్ల ఆకర్షితం కాకుండా తల్లిదండ్రుల పర్యవేక్షించాలనియాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. గురువారం జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా భువనగిరి జూనియర్ కాలేజీ నుండి ర్యాలీని ప్రారంభించారు. యువత చెడు అలవాట్ల వైపు ఆకర్షితులైతే వచ్చే నష్టాలు, కుటుంబంలో మన తల్లిదండ్రులు, మన కుటుంబీకులు పొందే దుఃఖం అధికంగా ఉంటుందని, చెడు అలవాట్లకు మొదటి నుంచి దూరంగా ఉండాలని తెలిపారు. యువత గంజాయి బారిన పడకుండా ఉండేందుకు విద్యార్థులకి అవగాహన కల్పించారు.ప్రతి విద్యార్థి చెడు అలవాట్లకు బానిస కాకుండా చదువు పై దృష్టి సారించి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలి అప్పుడే మంచి భవిష్యత్తు ఉంటుంది అని అన్నారు. యువత డ్రగ్స్ కి అలవాటుగా మారితే సమాజం భ్రష్టు పట్టిపోతుందని, యువత పెడ ద్రోవన పడుతుందని ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ విష్ణు మాట్లాడుతూ నేటి యువత రేపటి భావి భారత పౌరులని, వీరిలో కొంతమంది డ్రగ్స్ కు ఆకర్షితులైతే దేశ భవిష్యత్తు నాశనం అవుతుందని, దీనిని గుర్తించి డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన పెంచుకొని దూరంగా ఉండాలని సూచించారు.అడిషనల్ డీసీపీ లక్ష్మీ నారాయణ మాట్లడుతూ డ్రగ్స్ తో పాటు, గుట్కా, గంజాయి, మాదక ద్రవ్యాలు, సిగరెట్ మొదలగు చెడు అలవాట్లకు సైతం దూరంగా ఉండాలని, చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బతింటుందని, ఆలోచనా విధానం ఆలోచన శక్తి నశిస్తాయని అన్నారు.జిల్లా సంక్షేమ అధికారి నరసింహ రావు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు సంస్కారం, క్రమశిక్షణ చాలా ఆకీలకమని, వీటిని ఎట్టి పరిస్థితులలో కోల్పోవద్దని ఆయన పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లలు జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకునేందుకు తాము కష్టాలు పడుతూ పిల్లలకు మంచి సౌకర్యాలు కల్పిస్తారని, వాటిని ఎట్టి పరిస్థితుల్లో దుర్వినియోగం చేసుకోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లక్ష్మీ నారాయణ. ఎక్సైజ్ సూపరింటెండెంట్ విష్ణుమూర్తి, డిప్యూటీ డీఎంఎండ్ ఎచ్ఓ శిల్పిణి, మున్సిపల్ కమీషనర్, శ్రీనివాస్ నాయుడులు జిల్లా సంక్షేమ అధికారి సిబ్బంది. అంగన్వాడి టీచర్స్ విద్యార్థులు. పాల్గొన్నారు.

# ఘనంగా ఆవుల సాయి జన్మదిన వేడుకలు





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు పదవ వార్డు కౌన్సిలర్ ఆవుల మమత భర్త ఆవుల సాయి యాదవ్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయ న అభిమానులు, నాయకులు, కార్యకర్తలు మిత్రులతో కలిసి కొండపైకి చేరుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి మొక్కులు చెల్లించుకుని దర్శనం చేసుకున్నారు. అనంతరం ఆయనను అర్చకులు, వేద పండితులు వేద ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆయన కొండ కింద వైకుంఠ ద్వారం వద్ద టీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు ఏర్పాటుచేసిన కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత రెడ్డి ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డిలు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆవుల సాయి యాదవ్ కేక్ కట్ చేసి నాయకులు కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. గొంగిడి దంపతులు ఆవుల సాయి యాదవ్ కు కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. అక్కడి నుండి ఆయన ప్రదర్శనగా కొండపైకి వెళ్లే మెయిన్ రోడ్డు మార్గంలో ఆయన జన్మదినోత్సవం సందర్భంగా ఫీనిక్స్ సంస్థ వారి ఆధ్వర్యంలో పదవ వార్డులో ఏర్పాటు చేసిన ఉచిత నేత్ర వైద్య శిబిరం, ఉచిత రక్తదాన శిబిరం వద్దకు చేరుకున్నారు. అక్కడ 10 వ వార్డు ప్రజలు యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన ప్రజలు ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకునే నేత్ర వైద్య శిబిరాన్ని గొంగిడి దంపతులతో కలిసి ప్రారంభించారు. అనంతరం స్థానిక ప్రజలకు ఉచిత నేత్ర పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కంటి ఆపరేషన్లు అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించి మందులు అద్దాలు అందజేస్తామని నిర్వాహకులు ప్రకటించారు. అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో స్థానిక టిఆర్ఎస్ నాయకులు ఆవుల సాయి యాదవ్ మిత్రులు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి, ఆ పార్టీ మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య, గడ్డమీది రవీందర్ గౌడ్, పాపట్ల నరహరి, పెల్లి మెల్లి శ్రీధర్ గౌడ్, ఆరే శ్రీధర్ గౌడ్, గుణగంటి బాబురావు, మారెడ్డి కొండల్ రెడ్డి, గడ్డం చంద్రం గౌడ్, తదితరులతో పాటు యాదగిరిగుట్ట మండల పట్టణ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు. అదేవిధంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఆవుల సాయి యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఆలయంలో విశేష పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్య క్షేత్రంలో గురువారం నిత్య ఆరాధనలు శాస్త్రయుక్తంగా సాగాయి. హరి హరులను ఆరాధిస్తూ మొక్కులు చేపట్టారు. వేకువజామున సుప్రభాతం చేసి పూజారులు హారతి నివేదించారు. ఉత్సవమూర్తులకు అభిషేకించి అర్పించారు. వేదమంత్రాలతో ఆలయంలో సుదర్శన నారసింహ హోమం చేపట్టారు. విశ్వక్సేన ఆరాధనతో నారసింహ కళ్యాణం చేశారు. చరమూర్తుల మందిరంలో రామలింగేశ్వర స్వామిని కొలుస్తూ అభిషేకం చేశారు. పాత గుట్టలో నిత్యారాధనలు కల్యాణోత్సవ పర్వాలు జరిగాయి.

# గంధమల్ల రవి కుటుంబాన్ని పరామర్శించిన కల్లూరి



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట మండలం సైదాపురం గ్రామానికి చెందిన గంధమల్ల రవి ఇటీవల యాదగిరిగుట్టలో ఆత్మహత్య చేసుకొని మరణించారు. గురువారం వారి కుటుంబాన్ని పరామర్శించిన కల్లూరి రవికి ఇద్దరు ఆడపిల్లలు అని తెలిసి వారి ఉన్నత చదువుల కొరకు వీరికి 50,000 రూపాయల ఆర్థిక సాయం చేసి పిల్లలకు ఎల్లవేళలా అండగా ఉంటానని చెప్పిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్రా రెడ్డి. ఇట్టి కార్యక్రమంలో సైదాపురం గ్రామశాఖ అధ్యక్షులు నంద సిద్దులు, మాజీ ఎంపీటీసీ బీర్ల మహేష్, మాజీ వార్డు సభ్యులు కుమార్, మాసాయిపేట బిఆర్ఎస్ నాయకులు బండ సిద్దులు, స్వామి పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

## - కోదాడ నియోజకవర్గ పరిశీలకులు నాతాల రామిరెడ్డి



కోదాడ, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని తెదేపా కోదాడ నియోజకవర్గ పరిశీలకులు, రాష్ట్ర నాయకులు నాతాల రామిరెడ్డి అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వర రావు ఆధ్వర్యంలో బయ్యా నారాయణ అధ్యక్షతన నిర్వహించిన పట్టణ కమిటీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కోదాడ నియోజక వర్గంలో తెదేపా బలంగా ఉందని తెలంగాణలో రానున్న ఎన్నికల్లో టిడిపికే భవిష్యత్తు ఉంటుందన్నారు. తెలుగుదేశం పార్టీ బలోపేతం చేసే విధంగా శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ కార్యకర్తల అభిప్రాయాల మేరకు పట్టణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఉప్పుగండ్ల శ్రీనివాస రావు, ప్రధాన కార్యదర్శిగా వట్టికూటి సైదయ్య గౌడ్, ఉపాధ్యక్షులుగా ముంద్ర రవికుమార్, చల్లా బాబు, సహాయ కార్యదర్శిగా సంపేట బాలకృష్ణ, కార్యదర్శిగా గద్దే వెంకటేశ్వరరావులను ఎన్నుకున్నారు. బయ్యా నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వరరావు, కొల్లు నరసయ్య, గురవయ్య, శోభన్, చాపల శ్రీను, కోడె వాసు, నాగేశ్వరరావు, కోల్లు సత్యనారాయణ, కోదాటి గురవయ్య, సజ్జ రామ్మోహన్ రావు, చావా హరినాథ్, నెల్లూరు వెంకటేశ్వరరావు, లక్ష్మీనారాయణ, థామస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బొక్క జైపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

బీబీనగర్, మేజర్‌న్యూస్ ః బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు బీఆర్ఎస్ కార్యకర్తలు,నాయకులు గురువారం మండలంలోని పడమటిసోమారం గ్రామంలో గల శ్రీ లింగబసవేశ్వర స్వామి ఆలయం ఆవరణంలో ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు బొక్క జైపాల్ రెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బొక్క జైపాల్ రెడ్డి చేత కార్యకర్తలు కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉచిత టోల్‌గేట్ కోసం పోస్టుకార్డు ఉద్యమం





నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః మండల పరిధిలోని చిల్లేపల్లిలో జాతీయ రహదారిపై ఉన్న 20 కిలోమీటర్ల పరిధిలోని గ్రామాల వాహనదారులకు ఉచిత టోల్‌గేట్ సౌకర్యాన్ని కల్పించాలని కోరుతూ రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమారెడ్డికి విన్నవిస్తూ పోస్టు కార్డు ఉద్యమాన్ని సామాజిక కార్యకర్తలు సుంకర క్రాంతికుమార్, యారవ సురేష్‌లు పోస్టు కార్డు ద్వారా ఉద్యమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ టోల్‌గేట్ల విషయంలో పార్లమెంట్ సాక్షిగా 20 కిలోమీటర్ల పరిధిలోని ప్రతి వాహనదారుడికి ఉచిత టోల్‌గేట్ సౌకర్యం కల్పిస్తున్నామని ప్రకటించారని, కొన్ని చోట్ల ఉచిత ప్రయాణానికి అనుమతులు లభించినప్పటికి చిల్లేపల్లి టోల్‌గేట్ యజమాన్యం మాత్రం దానికి నిరాకరించడంతో పట్టణ, మండల 20 కిలోమీటర్ల పరిధిలోని వాహదారులతో రెండు పర్యాయాలు ధ ర్నాలు, రాస్తారోకోలు, విన్నపాలు సమర్పించినప్పటికి ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. నేరేడుచర్ల పరిధిలోని వాహనదారులు నిత్యం ఏదో ఒక అవసరం కోసం మిర్యాలగూడకు వెళ్తూ వస్తుంటారని,పెట్రోల్ భారానికి తోడు అదనంగా 85 రూపాయలు చెల్లించాల్సి వస్తుందన్న ఆవేదనలో వాహనదారులు ఉన్నారని ఈ విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకవెళ్తే కేంద్రం దృష్టికి తీసుకవెళ్లి సమస్య పరిష్కారం అయ్యేలా చూడాలన్న ఉద్దేశంతో పోస్టు కార్డు ఉద్యమాన్ని నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. మంత్రి ఉత్తమ్ చొరవ చూపి వెంటనే సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి మాజీ ఎంపీపీ శంకుస్థాపన



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : మండలం కోల్ ముంతాల్ పహాడ్ గ్రామంలో గురువారం దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు కొండమల్లేపల్లి మాజీ ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి కోల్ ముంతల్ పహాడ్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణా పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కాసార్ల వెంకటేశ్వర్లు, కొండమల్లేపల్లి మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్,మాజీ ఎంపిటిసి మాడుగుల యాదగిరి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి డ్రగ్స్‌ను నిర్మూలించాలి

## ర్యాలీని ప్రారంభించిన ఎస్ఐ గోపికృష్ణ

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : గంజాయి డ్రగ్స్ ను నిర్మించాలని ఎస్సై కస్తాల గోపికృష్ణ అన్నారు గురువారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల విద్యార్థులచే అంతర్జాతీయ మాదకద్రవ్యాల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ర్యాలీ నిర్వహించి విద్యార్థులకు, అవగాహన కల్పించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాసంస్థల సమీప దుకాణాలపై నిఘా పెట్టాలని, డ్రగ్స్ గంజాయి రవాణావిక్రయం తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పిలుపునిచ్చారు. అనంతరం నషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఉపేందర్, యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ మండల కమ్యూనిటీ మొబిలైజర్ వగ్గు సోమన్న, ఐసిడిఎస్ సూపర్వైజర్ స్వప్న, ఏ ఎస్ఐ రాములు, పిడి కీత రవికుమార్, ఉపాధ్యాయులు ఆనంద భాస్కర్ ,పోలీస్ సిబ్బంది శశికాంత్ రెడ్డి, మహేష్, అంగన్ వాడి కార్యకర్త వి. ఊర్మిళ, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# బ్రాహ్మణ వెల్లంల రిజర్వాయర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి

ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో





ఉదయ సముద్రం ఎత్తిపోతల పథకంలోని బ్రాహ్మణ వెల్లేముల రిజర్వాయర్ కింద తక్కిన భూసేకరణను త్వరితగతిన పూర్తి చేస్తే నిధులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఈ విషయంలో రైతులు సహకరించి త్వరితగతిన భూముల ను అప్పగించాలని, తద్వారా కాల్వ పనులను వేగవంతం చేసి పూర్తి చేసి రిజర్వాయర్ కింది లక్ష ఎకరాలకు సాగు నిరూ అందించేందుకు ప్రభుత్వానికి వీలవుతుందని తెలిపారు. గురువారం ఆయన బ్రాహ్మణ వెల్లేముల రిజర్వాయర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కాగా గత డిసెంబర్ 7న రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ రిజర్వాయర్‌ను ప్రారంభించి రిజర్వాయర్ కింది భూములకు సాగునీరు అందించడం జరిగింది. మూడు నెలల క్రితం కూడా ఒకసారి సాగునీటిని విడుదల చేయగా, బుధవారం ఒక పంపును, గురువారం మరో పంపును రెండు పంపులను ఆన్ చేసి పానగల్ ఉదయ సముద్రం నుండి నీటిని బ్రాహ్మణ వెల్లేముల రిజర్వా యర్లోకి నింపుతున్నారు. రెండు రోజుల్లో దాదాపుగా రిజర్వాయర్ పూర్తిస్థాయిలో నిండనుంది. సుమారు 960 క్యూసెక్కుల నీరు రిజర్వాయర్‌లోకి రానుంది. గతంలో లాగే ఈ సంవత్సరం రైతులు పంటలు సాగు చేసుకునేందుకు, అలాగే చెరువులు నింపుకోవడం ద్వారా భూగర్భ జలాలు పెంచేందుకు చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. రైతులతో మంత్రి మాట్లాడుతూ బ్రాహ్మణ వెల్లెముల కింద అనుకున్నట్లుగానే లక్ష ఎకరాలకు సాగునీరు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని, అయితే ఇంకా 1800 ఎకరాల భూసేకరణ మిగిలిపోయి ఉందని, ఈ భూములను త్వరితగతిన ప్రభుత్వానికి అప్పజెప్పితే కాలువలను త్వరగా తవ్వడం జరుగుతుం దని, తద్వారా అనుకున్న లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని రైతులతో అన్నారు. భూములు అప్పగించిన రైతులకు చెల్లింపులలో జాప్యం చేయొద్దని పక్కనే ఉన్న రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్‌ను ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఉదయ సముద్రం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.శ్రీనివాస్ రెడ్డి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు మంత్రి వెంట ఉన్నారు.

# ఏరియా ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న డాక్టర్ల పోస్టులను భర్తీ చేయాలి



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః స్థానిక ఏరియా ఆసుపత్రిలో ఖాళీగా ఉన డాక్టర్ల పోస్టులను భర్తీ చేయాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు తంగెళ్ల వెంకటచంద్ర ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఐద్వా (అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం) ఆధ్వర్యంలో ఏరియా ఆసుపత్రిలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆసుపత్రిలో స్కానింగ్ మిషన్, రేడియాలజిస్ట్, బ్లడ్ స్టోరీ వంటి సదుపాయాలను తక్షణమే ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు ఇందిరాల త్రివేణి, నర్సింగ్ లింగమ్మ, ఇందిరాల ఆదిలక్ష్మి, సంఘం డైరక్టర్ ఇందిరాల లక్ష్మి, బండి లక్ష్మి, ఎల్లంశెట్టి వెంకటరమణ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి

## ఎమ్మెల్యే మందుల సామేల్





నూతనకల్, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. గురువారం మండల పరిధి లోని తాళ్ల సింగారం గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధుల నుండి 20 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని, ఎర్ర పహాడ్ గ్రామంలో 12 లక్షల వ్యయంతో నిర్మించిన అంగన్వాడి కేంద్రం భవనం ప్రారంభోత్సవ కార్యక్రమా నికి గురువారం ముఖ్య అతిథులుగా హాజరై భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమ న్నారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పనులు చేయడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్‌పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, ఎంపీడీవో సునీత, తహసిల్దార్ శ్రీనివాసరావు, గ్రామ శాఖ అధ్యక్షులు లింగాల రామచంద్రయ్య, మాజీ సర్పంచ్ గుర్రం సత్యనారాయణ, పిఎసిఎస్ డైరెక్టర్ పసుల వెంకన్న యాదవ్, తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు పాల్వాయి నాగరాజు, మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఎంపిడివో కార్యాలయంలో గ్రామపంచాయతీ కార్మికుల వర్కర్స్ యూనియన్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేసి ఎంపిడివో లావణ్యకు వినతిపత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న వేతనాలను విడుదల చేయాలన్నారు. జూలై 9న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మికులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియూ నాయకులు ఇంటి తిరపయ్య, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు షేక్ హసన్‌మియా, సురభి వెంకటేశ్వర్లు, వెంకటరెడ్డి, మట్టయ్య,రవి, గౌస్మియా, నాగరాజు, రవి, చంటి, శ్రీనివాసులు, నవీన్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# వినతి పత్రం అందజేసిన జిల్లేపల్లి దుర్గాప్రసాద్

## ప్రైవేటు పాఠశాలల పై సత్వరమే ఫీజుల నియంత్రణ కమిటీఏర్పాటు చేయాలి

## ప్రభుత్వ పాఠశాలలో ఎల్‌కేజీ, యూకేజీ, నర్సరీ, ప్రవేశపెట్టాలి



మునగాల, మేజర్‌న్యూస్ : హైదరాబాదులోని స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ డైరెక్ట ర్‌ని గురువారం కలిసి వినతి పత్రం అందజేసిన ముంగాల మండలానికి చెందిన జిల్లేపల్లి దుర్గాప్రసాద్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2009 విద్యకు చట్టం ప్రకారం 25% రాయితీని కల్పించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాదిరి గానే తెలంగాణ ప్రభుత్వం కూడా నోటిఫికేషన్ విడుదలచేసి అమలు చేయాలని, అంతేకా కుండా, ఫీజుల నియంత్రణ కమిటీ సత్వరమే నిర్ణయించి ఏ ఏ తరగతులకు ఎంత ట్యూషన్ ఫీజులు తీసుకోవాలో తెలియజేసి, పేద మధ్యతరగతి పిల్లల జీవన స్థితుల మేరకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల మండలాల గ్రామాల ప్రైవేటు పాఠశాలలో చదివే పిల్లలకు వారి జీవన విధానాల ఆధారంగా ఫీజులు నిర్ణయించి అమలు చేయాలని, నర్సరీ నుండి ఐదో తరగతి వరకు వారి సొంత బుక్స్ పబ్లికేషన్ చేసి 5000 నుండి 15 వేల వరకు బుక్స్ పేరుతో నిలువు దోపిడీ చేస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలలో ఉన్న బుక్స్ మాత్రమే ప్రైవేట్ పాఠశాలలో అమలుచేయాలని, అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలలో కూడా ఎల్ కేజీ, యూకేజీ, నర్సరీ, ఎందుకు అమలు చేయడం లేదని, ఇది పేరు మీద ప్రైవేటు పాఠశాలలో వేల ఫీజులు దోపిడీ జరుగుతుందని, తక్షణమే ప్రభుత్వం స్పందించి, ప్రభుత్వ పాఠశాలలో కూడా ఎల్‌కేజీ, యూకేజీ, నర్సరీ, ప్రవేశపెట్టాలని, ఈ సందర్భంగా మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు జిల్లేపల్లి దుర్గాప్రసాద్, తెలంగాణరాష్ట్ర పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ డాక్టర్ వి.నవీన్ నికోలస్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు.

ఫోటోరైటప్ ః మాట్లాడుతున్న దృశ్యం (26ఎస్ఆర్‌పిటి03)

# మహిళలు కోటేశ్వరులుగా మారాలి

## మహిళలు నైపుణ్యం పెంపొందించుకోవాలి

## త్వరలో మహిళలకి పెట్రోల్ బంక్‌లు ః జిల్లా కలెక్టర్



సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః మహిళలు కోటీశ్వరులుగా మారాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ ఆకాంక్షించారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అలీప్ (అసోసియేషన్ ఆఫ్ లేడి ఎంటర్ ప్రైన్యూర్ ఆఫ్ ఇండియా), గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) మహిళలకు నిర్వహించిన శిక్షణ తరగతులలో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ర్యాంప్ (రైసింగ్ అండ్ ఆక్సిలీరేటింగ్ ఎమ్.ఎస్.ఎమ్.ఈ. పెర్ఫార్మెన్స్) అనేది ప్రపంచ నిధులతో ఎమ్.ఎస్. ఎమ్.ఈ.ను బలోపేతం చేసే పథకం అన్నారు. ర్యాంప్ పథకంలో భాగంగా స్వయం సహాయక బృందాలను ఎమ్.ఎస్.ఎమ్.ఈ. పరిధిలోకి తెచ్చి వారి అభ్యున్నతి సాధించాలనే సంకల్పంతో పని చేస్తుందన్నారు. దీనిలో భాగంగా మహిళలను వ్యాపారవేత్తలుగా మారేందుకు 15 రోజుల పరిశ్రమ నిర్వహణ, వ్యాపార ఉత్పత్తుల మార్కెటింగ్ మెలుకువలు, నైపుణ్యాభివృద్ధి కొరకు శిక్షణ ఇవ్వటం జరుగుతుందని శిక్షణ అనంతరం ఎస్‌హెచ్‌జి మహిళల కోసం సొంతంగా వ్యాపారం చేయుటకి అవసరమైన సహాయం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అలీప్ సెక్రటరీ పద్మజ కృపాకర్, డిఆర్‌డిఏ పిడి వివి అప్పారావు, ఏపిడి సురేష్, లక్ష్మినారాయణ, డిబియమ్‌లు, ఏపియమ్‌లు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.